మొక్కలు ఎండిపోకుండా చూడాలి

మిర్యాలగూడ : నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా చూడాలని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి సూచించారు. శనివారం మండలంలోని గూడూ రు, బోట్యానాయక్ తండా, చింతపల్లి గ్రామాల్లోని నర్సరీలను ఆమె పరిశీలించి మాట్లాడారు.







న్యూ ఇయర్ వేడుకలు


హాలియాలోని న్యూకిడ్స్ స్కూల్‌లో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు


మిర్యాలగూడ పట్టణంలోని సంతోష్‌నగర్‌లో గల వర్డ్ అండ్ డీడ్ పాఠశాలలో..


పెద్దవూర ఆశ్రమ పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో రూ.15లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వైస్ చైర్మన్ రహత్‌అలీ, కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు హన్మంతు వెంక టేష్‌గౌడ్, రయీస్, జయప్రకాష్, దేవేందర్, నాయకులు పున్న వెంకటేష్, వేముల రాజు, సైదులు తదితరులున్నారు.


రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

అర్హులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చింతపల్లి మండలానికి చెందిన 93మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీఓ గోపీరాం, చింతపల్లి జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ, నాయకులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్, శ్రీనివాస్‌రెడ్డి, వింజమూరి రవి, ఎల్లంకి అశోక్, శ్వేత, లలితామోహన్, ఖాలేద్ ఉన్నారు.

సీఎం కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి

హాలియా : ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే నాగార్జునసాగర్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య, పెద్దవూర జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, ఎంపీపీ బొల్లం జయమ్మ, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ విరిగినేని అంజయ్య, సొసైటీ చైర్మన్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ సుధాకర్ ఉన్నారు. అదేవిధంగా అనుముల, త్రిపురారం, పెద్దవూర, తిరుమలగిరి(సాగర్), నిడమనూరు మండలాలకు చెందిన 31 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే భగత్

జానకమ్మ ఆశయాలను సాధించాలి

మిర్యాలగూడ అర్బన్ : సీపీఎం అభివృద్ధికి ఎనలేని సేవలందించిన కట్టబోయిన జానకమ్మ ఆశయాలను సాధించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జానకమ్మ 12వర్ధంతి సందర్భంగా నందిపాడు చౌరస్తాలో ఆమె స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, డబ్బికార్ మల్లేష్, రవినాయక్, మంగారెడ్డి, వరలక్ష్మి, పరశురాములు, శశిధర్‌రెడ్డి, ఆయూబ్, రామ్మూర్తి, గోవర్ధని, ఊర్మిళ, గాదె పద్మమ్మ తదితరులున్నారు.


నివాళులర్పిస్తున్న జూలకంటి రంగారెడ్డి

క్రీడలతో మానసికోల్లాసం : ఎమ్మెల్సీ

నిడమనూరు : క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శనివారం నిడమనూరు మండల కేంద్రంలోని నెహ్రూ యువకేంద్రం, ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో తిరుమలగిరి ఎంపీపీ భగవాన్‌నాయక్, రుద్రాక్షి నర్సింహ, రమేష్, బాలరాజు, హెచ్ఎం నర్సిరెడ్డి, జావేద్, గిరి, కోటేష్ ఉన్నారు.

రైతులు ఆందోళన చెందొద్దు

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : సాగర్ ఆయకట్టు సాగు నీటి విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయకట్టు కింద వరి సాగు పూర్తయ్యే వరకు నీటి విడుదల కొనసాగుతుందని తెలిపారు. వారబందీ పద్ధతిన నీటిని విడుదల చేస్తున్నా.. రైతుల అవసరాలకు అనుగుణంగా.. సంబంధిత అధికారులతో సంప్రదింపులు చేసి నీటి విడుదలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.











రాజీమార్గమే రాజమార్గం

మిర్యాలగూడ టౌన్ : రాజీ మార్గం ద్వారా కేసులను సత్వరం పరిష్కరించుకోవచ్చని, రాజీ మార్గమే రాజమార్గం లాంటిదని 5వ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ ఆర్.రఘునాథరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో ప్రీ లిటిగేషన్‌కు కేసుల్లో ఇరు పార్టీకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత న్యాయ సేవలను అందించేందుకు న్యాయవాదులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య, ప్రభుత్వ న్యాయవాదులు ఉన్నం సత్యనారాయణ, సకినాల వేలాద్రి, లింగంపల్లి శ్రీనివాస్, న్యాయవాదులు ఏచూరి శ్రీనివాస్, ఎక్బాల్, వేణుగోపాల్‌రావు, కరుణాకర్ తదితరులున్నారు.

నీటి శాంపిల్స్ సేకరణ

మిర్యాలగూడ టౌన్ : పట్టణ శివారులో గల అప్పలమ్మ చిన చెరువు, యాద్గార్‌పల్లి చెరువుతో పాటు పట్టణంలోని పలు వార్డుల్లో పేజల్ స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం నీటి శాంపిల్స్ సేకరించింది. పట్టణంలోని వివిధ వార్డుల్లో ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి పథకం ట్యాంకులు, నల్లాల ద్వారా సరఫరా అయ్యే నీటి షాంపిల్స్ ఆ బృందం సేకరించింది. అమృత్ పథకం అమలవుతున్న మున్సిపాలిటీల్లో నీటి శాంపిల్స్ సేకరిస్తున్నట్లు ఆ బృందం తెలిపింది.

రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

అడవిదేవులపల్లి : మండలంలోని బాల్నేపల్లిలో రౌడీ షీటర్లకు మిర్యాలగూడ రూరల్ సీఐ సత్యనారాయణ కౌన్సిలింగ్ ఇచ్చారు. చిన్నచిన్న సమస్యలతో కేసుల వరకు వెళ్లి జైలు జీవితాలను అనుభవించవద్దని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, మాడుగులపల్లి ఎస్ఐ నరేష్, జెడ్పీటీసీ కుర్ర సేవానాయక్, సర్పంచ్ కుర్ర బీమానాయక్ తదితరులున్నారు.

ఉపాధ్యాయుల హక్కుల సాధనకు పోరాడాలి

మిర్యాలగూడ టౌన్ : గిరిజన ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలను నిర్వహిస్తున్న ఏకైక సంఘం తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం అని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనావత్ మోతీలాల్ నాయక్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన టీజీయూఎస్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా కృష్ణకాంత్‌నాయక్ ఎన్నికయ్యారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు డీఏవీ విద్యార్థులు


నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలోని హైలాన్‌కాలనీలోగల డీఏవీ పాఠశాల విద్యార్థులు ఉమ్మడి నల్లగొండ జిల్లా 37వ సీనియర్ నెట్‌బాల్ అసోసియేషన్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. బాలికల విభాగంలో హసిత, దివ్య ఎంపిక కాగా వీరిని జెన్‌కో సీఈ మంగేష్‌కుమార్, ఎస్‌సీ రఘురాం, పాఠశాల యాజమాన్యం అభినందించారు. వీరు ఖమ్మం జిల్లాలో ఈ నెల 6, 7, 8 తేదీల్లో నిర్వహించనున్న పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

క్రీడాకారుడికి ఆర్థికసాయం

నిడమనూరు : మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన క్రాస్ కంట్రీ క్రీడాకారుడు ధనుష్‌కు పఠాన్‌చెరువు సీఐ వేణుగోపాల్‌రెడ్డి శనివారం ఆర్థిక సాయం అందజేశారు. ధనుష్ జనవరి 7, 8 తేదీల్లో గుహవాటిలో నేషనల్ క్రాస్‌కంట్రీ (మారథాన్) టోర్నీలో పాల్గొనున్నాడు. అక్కడికి వెళ్లి వచ్చేందుకు ఖర్చులు మొత్తం రూ.35 వేల వరకు సీఐ వేనుగోపాల్‌రెడ్డి భరిస్తున్నారు.

పింఛన్ కష్టాలు

దేవరకొండ : ఇటీవల పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. మిర్యాలగూడకు చెందిన పలువురు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోగా చాలా మందికి దేవరకొండలో పింఛన్ మంజూరైంది. దీంతో మిర్యాలగూడకు చెందిన 40 మంది లబ్ధిదారులు పింఛన్ తీసుకునేందుకు శనివారం ప్రైవేట్ బస్సులో దేవరకొండ పోస్టాఫీస్ వద్దకు వచ్చారు.


దేవరకొండ పోస్టాఫీస్ వద్ద పింఛన్ కోసం వేచి ఉన్న మిర్యాలగూడ నుంచి వచ్చిన లబ్ధిదారులు



